తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
07 అక్టోబర్ 2025
పేజీలు : 8



## ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా
# చర్యలు తీసుకోవాలి

**చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలి : బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**

**భువనగిరి, అక్టోబర్ 6(జనం సాక్షి) :**
సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడికి యత్నించడాన్ని ఖండిస్తూ, దాడికి పాల్పడ్డవాన్ని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న నాలుగు పిల్లర్లలో ఒకటైన

మిగతా 2లో



## ప్రణాళిక ప్రకారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలి

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలో ప్రణాళిక ప్రకారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ సోమవారం అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తమ వార్డు ప్రజలు ఆ ఇబ్బందులు పడలేరని అన్నారు.45వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేయవద్దని కోరారు.ఇటీవల వార్డులో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులతో ప్రజలు ప్రమాదాల బారిన పడ్డారని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం పెద్ద గుంటలు తీసి చిన్న పైపులు వేసి నామమాత్రంగా పూడ్చి వెళ్తున్నారని, దీంతో ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారని తెలిపారు.పట్టణంలోని ఏ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు విజయవంతంగా పూర్తయ్యాయో చెప్పాలన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు నిలిపివేయాలని కోరారు

## సీఎంఆర్ఎఫ్ చెక్‌ల
# గోల్‌మాల్ కేసు

**చెక్‌ల అక్రమాల కేసులో 8 మంది అరెస్ట్**

**రూ.7.30 లక్షల నగదు, 44 చెక్స్ స్వాధీనం**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా**



2

## అలయ్ బలయ్ కార్యక్రమంతో
# బంధాలు బలోపేతం



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104ఏ డిస్ట్రిక్ట్ సూర్యాపేట వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసారా అలయ్ బలయ్ కార్యక్రమంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.గతంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ లుగా పని చేసిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఐఈసి సభ్యులు తోట శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించిన వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్ గుప్తాను అభినందించారు.అలయ్ బలయ్ కార్యక్రమంతో బంధాలు బలోపేతం అవుతాయని అన్నారు.ఐఈసి సభ్యులు రాచర్ల కమలాకర్ మాట్లాడుతూ రాబోయే సంవత్సరం ఎలక్షన్ ఆఫీసర్ గా తనను ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ నియమించారని తెలిపారు.వాసవి క్లబ్ లో సభ్యత్వం 180 రూపాయలు మాత్రమేనని, తమ కుటుంబ సభ్యులను వాసవి క్లబ్ లో మెంబర్స్ గా చేర్పించాలని, 100 సభ్యత్వాలు చేర్పిస్తే ప్రోత్సహకం అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐపీసీలు సింగరికొండ రవీందర్,కలకోట లక్ష్మయ్య,రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మయ్య, బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి వేణుమాధవ్, పబ్బతి ప్రవీణ్, ఈగ వెంకటేశ్వర్లు,గుండా శ్రీధర్, మిట్టపల్లి రమేష్, వంగవేటి రమేష్,చల్లా లక్ష్మి ప్రసాద్, బిక్కుమళ్ల నాగేశ్వరరావు, తల్లాడ సోమయ్య, అంజన్ ప్రసాద్, బెలిదె శ్రీనివాస్, దేవరశెట్టి సత్యనారాయణ, చల్లా చొక్కారావు, ముప్పారపు భాను ప్రసాద్, శ్రీరంగం రాము, గుండా ఉపేందర్, బూర్లె రామ్మూర్తి, ఇమ్మడి శ్రీనివాస్, కొండ్లె కృష్ణయ్య,నీలా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న
# గుర్రంపోడ్ తహసీల్దార్ కార్యాలయం

**గుర్రంపోడు అక్టోబర్ 06 (జనంసాక్షి)**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు తహసీల్దార్ కార్యాలయ ఆవరణ చిన్నపాటి చెరువును తలపిస్తుంది. ఏ చిన్న వర్షం వచ్చి నా చుక్క నీరు బయటికిపో కుండా చెరు వులా మారి రాక పోకలకు ఇబ్బందిగా మారుతుంది. ఆదివారం సోమవారం కురి సిన వర్షానికి నీరు నిలిచి కార్యాలయంలోకి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. మోకాళ్ళ లోతుకు పైగా వర్షపు నీరు నిల వడంతో వివిధ పనుల నిమి త్తం కార్యాలయా నికి వచ్చిన ప్రజలు వర్షం నీటిని చూసి తిరిగి వెనక్కి వెళ్ళుతున్నారు. ఎప్పుడు వర్షం వచ్చినా తహ సీల్దార్ కార్యాలయంలో ఇదే పరిస్థితి. సంబంధిత అధికా రులు ఇప్పటికైనా మేల్కొని వర్షపు నీటిని మోటార్ల ద్వారా తొలగించి, కార్యాలయంలో నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# టీజీవో అధ్యక్షులుగా కొంగర వెంకటేశ్వరరావు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
టీజీవో భవనం నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి (ఎలక్షన్ ఆఫీసర్) అధ్యక్షులుగా వ్యవహరించడం జరిగింది. ఇప్పటివరకు ఖాళీగా ఉన్న అధ్యక్ష పోస్ట్ ని కొంగర వెంకటేశ్వర్లు నీ కార్యవర్గ సభ్యులు చే ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న మల్లెల రవీంద్ర ప్రసాద్ కీ ఖాళీగా ఉన్న అసోసియేట్ ప్రెసిడెంట్ పోస్ట్ ని కార్యవర్గ సభ్యులుచే ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ ని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఖాళీ అయిన ట్రెజరర్ పోస్ట్ ని డాక్టర్ సూరంపల్లి రాంబాబు కి కార్యవర్గ సభ్యులు చే ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులకు



టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, పుష్పరాజ్, ఎం సతీష్, తమ్మిశెట్టి శ్రీనివాస్, శ అరుణ కుమారి, గోపాలకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు, కార్యదర్శి డాక్టర్ బి రవికుమార్, డాక్టర్ కే కిరణ్ కుమార్, డాక్టర్ బి శ్రీనివాస్, అగ్రికల్చర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు భాస్కర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్‌ల గోల్‌మాల్ కేసు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

సీఎంఆర్ఎఫ్ చెక్ ల అక్రమాల కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.జిల్లాలోని మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ నందు నమోదైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కాం కేసులో ఎనిమిది మంది నిందితులు బాధితులకు వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నకిలీ బాధితుల అకౌంట్ లలో వేసి మోసపూరితంగా డబ్బులు డ్రా చేసి స్కాంకు పాల్పడినట్లు తెలిపారు.వారిని సోమవారం అనంతగిరి మండలం పాలారం గ్రామంలో సమాచారంతో 8 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన బాధితుడు పక్షవాతంకు వైద్యం చేయించుకున్న సందర్భంగా హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా అతనికి నగదు వచ్చిందన్నారు.వచ్చిన ఈ నగదు చెక్కును అతనికి రాకుండా చేశారని ఫిర్యాదు వచ్చిందని,లబ్ధిదారునికి చేరకుండా ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేస్తున్నటు వంటి ప్రైవేట్ వ్యక్తులు మోసపూరితంగా వేరే నకిలీ లబ్ధిదారుల అకౌంట్ లో వేసుకొని మోసం చేశారని అన్నారు.దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిందితులు నేరానికి పాల్పడ్డట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎవరైనా బాధితులు ఇలా మోసపోయినట్లయితే మేళ్లచెరువు ఎస్ఐకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.వారి నుండి రూ.7.30 లక్షల నగదు, లబ్ధిదారులకు ఇవ్వని 44 చెక్కులు, 6 బ్యాంక్ పాస్ బుక్స్, 6 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పని చేసే ప్రవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తుల పేర్లు మార్చి హుజూర్ నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేకు తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లు మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారని అన్నారు.మొత్తం 51 చెక్కులకు గాను నిందితులు వాడుకున్న 7 చెక్కుల మొత్తం రూ.9.50 లక్షలని,అందులో బాధితునికి ఇవ్వగా మిగిలిన రూ.7.30 లక్షలు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఇంకా 44 వాడని చెక్కులను స్వాధీనం చేసుకోగా, ఆ చెక్కుల మొత్తం విలువ 34,58,400 రూపాయలని తెలిపారు.ఈ కేసులో నిందితులు పెండెం వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పులిదిండి ఓంకార్, మాదాసు వెంకటేశ్వర్లు,మట్టపల్లి సైదులు, గొట్టెముక్కుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సైదులు,బెల్లంకొండ పద్మ అని తెలిపారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించడంలో పర్యవేక్షణ చేసిన సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, చాకచక్యత ప్రదర్శించన కోదాడ రూరల్ సిఐ కె.ప్రతాప్ లింగం, మేళ్ళచెర్వు ఎస్ఐ పి.పరమేష్, హెడ్ కానిస్టేబుల్ జూకూరి నాగేశ్వర్ రావు, లింగరాజు, కానిస్టేబుల్స్ మాదాసు రామారావు, దిలీప్ కుమార్, పాలోజు రామకృష్ణాచారి, నరసింహారావులను అభినందించారు.ఈ కేసును ఛేదించిన సిబ్బందికి రివార్డ్స్ అందించారు.





# కావేరి సీడ్స్ బంపర్ ఆఫర్

**రీజినల్ మేనేజర్ రహమత్ రెడ్డి**

**మునుగోడు అక్టోబర్ 06(జనంసాక్షి):**

మునుగోడు మండల కేంద్రంలోని కొమ్ము కృష్ణయ్య వ్యవసాయ క్షేత్రంలో కావేరి సీడ్స్ బంపర్ 172 రకం మీద రీజనల్ మేనేజర్ రహమత్ రెడ్డి,టి ఎం సుమన్ లు రైతులతో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ యం మాట్లాడుతూ కావేరి బంపర్ 172 రకం సీడు అన్ని రకాల భూములను వాటి సారవంతంను తట్టుకొని రసం పీల్చే పురుగు తెగులను తట్టు కుంటుందనీ, అలాగే పత్తి ఆకులపై నూగు ఉండటం వలన రసం పీల్చే పురుగుల బెడద కూడా తక్కువ ఉంటుందనీ, కాయల సైజు పరిమాణం లావుగా కలిగి ఉండటంవలన పత్తి మార్కెట్లో మంచి రేటు ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పిఎఫ్ఎ ఉదత వెంకన్న, రమేష్ వివిధగ్రామాల నుంచి వచ్చిన రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్స్ నూతన కార్యవర్గానికి ఘనసన్మానం

**వేములపల్లి అక్టోబర్ 5 (జనంసాక్షి):**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద రైస్ ఇండస్ట్రీ గా పేరుందిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులకు వేములపల్లి మండలంలోని దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ హాజరయ్యారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కు నూతనంగా ఎంపికైన సభ్యులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు . అనంతరం దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ యజమాని జెవి రమణ మాట్లాడుతూ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వ్యాపారుల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శులు భోగవల్లి వెంకటరమణ, చౌదరి, ఉపాధ్యక్షులు గోళ్ల రామ శేఖర్, కోశాధికారి గందె రాము, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, వీరితోపాటు కార్యవర్గ సభ్యులు , దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ యాజమాన్యం జె వి రమణ, చలమారెడ్డి, తిరుపతిరావు ,గోపి, సురేందర్, రవి ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

**రామన్నపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి):**

రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కునే పద్ధతి సరైంది కాదని భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకులను రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. ట్రిబుల్ ఆర్ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని హెచ్ఎండిఏ కార్యాలయం ముందు సిపిఎం ధర్నాకు పిలుపునిచ్చిన సందర్భంగా రాత్రికి రాత్రి సిపిఎం నాయకులను రైతులను అరెస్టు నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్లో కార్యకర్తలతో తో సిపిఎం కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ రోడ్డులో గతంలో చేసిన అలైన్మెంట్ కు విరుద్ధంగా నూతనంగా చేయడం అనేకమంది పేద రైతుల భూములు



కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దివిస్ లాంటి కార్పొరేటు బడా పెట్టుబడిదారులకు తలొగ్గి అమాయక రైతుల భూములు బలి చేయవద్దని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, మేడి గణేష, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు గుండాల నరేష్, మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, కూనూరు మల్లేష్, గుండాల ప్రసాద్, బావండ్లపల్లి సత్యం,గుణగంటి మల్లేశం, నాగటి లక్ష్మణ్, తాడూరి కృష్ణ, గుండాల బిక్షం, గుండాల నరేష్, కొమ్ము నాగరాజు, కొమ్ము నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాం

✧ఎన్నికల సర్దుబాటు లేకుంటే బలమైన కేంద్రాల్లో పోటీ

✧సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో లౌకిక పార్టీలతో అవగాహన చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. ప్రస్తుతం చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.ఎన్నికల అవగాహనకు లౌకిక పార్టీలు కలిసి రాకపోతే వామపక్ష పార్టీలతో కలిసి ఎన్నికల్లో ముందుకు సాగుతామన్నారు.ఈ ఎన్నికల్లో తమ పార్టీ బలమైన ప్రాంతాలలో పోటీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో 9 జడ్పీటిసి, 56 గ్రామ సర్పంచ్, 59 ఎంపీటీసీ స్థానాల్లో బరిలో దిగుతామన్నారు.ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సిజెఐ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**భారతదేశానికి ఆర్ఎస్ఎస్, బిజెపి చాలా ప్రమాదకరం**

**భారతదేశ రాజ్యాంగ వ్యవస్థలపై తీవ్ర దాడి**

**న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్**

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 06 (జనంసాక్షి):**

సుప్రీంకోర్టు సిజెఐ బిఆర్ గావాయిపై జరిగిన దాడి సరైన విధానం కాదని పవిత్రమైన న్యాయవృత్తిలో పనిచేస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో ఇలాంటి సంఘటనలు జరగడం తీవ్రంగా ఖండిస్తున్నామని న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం న్యాయవ్యవస్థపైనే కాదు దేశంపై జరిగిన దాడిగానే పరిగణించాలన్నారు. మతం పేరుతో దేశంపై, న్యాయవ్యవస్థపై దాడి జరుగుతుందంటే సాధారణ ప్రజల పట్ల వీళ్ళ అకృత్యాలు ఏ స్థాయిలో ఉంటాయో అర్థం చేసుకోవొచ్చు అని అన్నారు. దేశంలోనే మత ఉగ్రవాదులు ఉన్నారని వారు అన్ని రంగాలలో ఉన్నారని వారు రాజ్యాంగ, దేశ వ్యతిరేఖ కార్యాకలపాలకు పాల్పడుతూ భిన్నత్వంలో ఏకత్వం నినాదాన్ని దెబ్బతీసి కల్లోలం చేయాలన్నే వారి లక్ష్యంగా దేశంలో రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ సంస్థను ఉగ్రవాద సంస్థగా పరిగణించి వెంటనే ఆర్ఎస్ఎస్ ను రద్దు చేయాలన్నారు. అల్లరి మూకలని అరెస్ట్ చేసి బేషరతుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ ఎంత ప్రమాదమో దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రేపు దేశవ్యాప్త నిరసనకు దేశ పౌరులందరు, ప్రజా సంఘాలు, కుల, మత, మహిళా సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ప్రతి ఒక్కరు బైకాట్ చేయాలిసిందిగా విజ్ఞప్తి చేస్తున్నా అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**చౌటుప్పల్ అక్టోబర్ 6 (జనంసాక్షి)**



గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దండు మల్కాపురం హెచ్పి పెట్రోల్ బంక్ ముందు సుమారు( 60) వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఆయన తెలిపారు. మృతుడు 5.4 అడుగుల ఎత్తు, ఉన్నాడని, శరీరంపై చొక్కా ధరించబడి లేకుండా ప్యాంటు కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో హెచ్పి పెట్రోల్ బంక్ సిబ్బంది సమాచారం మేరకు అక్కడికి చేరుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు.మృతుని వివరాలు తెలిసినవారు 8712553699 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# కోటమైసమ్మ జాతర హుండి లెక్కింపు

### జాతర ఆదాయం రూ.29.10 లక్షలు



**కారేపల్లి, అక్టోబర్ 06 (జనంసాక్షి) :**

కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో దసరా సందర్భంగా 5 రోజుల పాటు జరిగిన జాతర సోమవారం తో ముగిసింది. జాతర హుండీ, ఇతర ఆదాయాలను అధికారులు సోమవారం లెక్కించారు. ఈ ఏడాది జాతర అన్ని ఆదాయాలు కల్పుకోని రూ.29.10 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాబి రామారావు, ఆలయ ఈవో వేణుగోపాలచార్యులు తెలిపారు. ఖమ్మం దేవాదాయ ఇన్‌స్పెక్టర్ ఈ.వెంకటేశ్వర్లు సమక్షంలో హుండీల లెక్కింపును చేపట్టారు. గత ఏడాది కంటే కేవలం రూ.1.92 లక్షల ఆదాయం పెరిగింది. జాతరలో దుకాణాల వేలం హక్కుల ద్వారా రూ.9.65 లక్షలు, హుండి ఆదాయం రూ. 7.42 లక్షలు, పూజా టిక్కెట్ల మ్మకాల ద్వారా రూ. 4.95 లక్షలు, షాపులకు స్థల కిరాయిల ద్వారా రూ. 5.41 లక్షలు అమ్మవారి చీరల వేలం ద్వారా రూ. 80 వేలు, వాహన పూజ లైసెన్స్ ద్వారా రూ. రూ.84 వేలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. జాతరలో పూజల నిర్వాహణ ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాదితో పోల్చితే రూ.56 వేలు తగ్గగా, వేలం, హుండి, షాపుల కిరాయిల ద్వారా ఆదాయం గణనీయంగా పెరిగింది. జాతర విజయవంతానికి కృషి చేసిన పోలీసు శాఖ, దేవాదాయశాఖ సిబ్బంది, వైద్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉసిరికాయలపల్లి గ్రామస్తులు, వాలంటీర్లకు, మీడియాకు ఆధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు చాగంటి వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### పాలకుర్తి శ్రీకాంత్ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు

**తుంగతుర్తి అక్టోబర్ 6 (జనం సాక్షి)**

పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామం లో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో ఆవాస ప్రాంతాలను పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పైన కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గంజాయి డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలను చైతన్య పరిచే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, డప్పు శంకర్,పాక ఉపేందర్,మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ,కుందమల్ల నాగలక్ష్మి,ములకలపల్లి మల్లమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## ఓబన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం

కోదాడ, అక్టోబర్ 6 (జనం సాక్షి):

స్వాతంత్ర్య పోరాట యోధుడు వడ్డెర ఓబన్న వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కోదాడ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బస్టాండ్ వద్ద గల ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి అన్ని పార్టీల నాయకులు, వడ్డెర సంఘం నాయకులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాల్లో పుట్టినప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిపై అలుపెరగకుండా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న, అతని ఆశయ సాధన ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. త్వరలో జరగబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర కులస్తులకు రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంటిపులి వెంకటేష్, బత్తుల ఉపేందర్, చింతల నాగేశ్వర రావు, చింతల లింగయ్య, వంటిపులి శ్రీనివాస్, ఓర్సు దుర్గా రావు, ఉప్పతల కోటేశ్వర రావు, బండ్ల దాసు, ఉప్పతల శ్రీనివాస్, వేముల రాము, చల్లా వెంకన్న, బత్తుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ 42% రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం

**బీసీల 42% రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా సబ్బండ బిసి కుల సంఘాల సమావేశంలో పాల్గొన్న పోత్నక్ ప్రమోద్ కుమార్**

**భువనగిరి, అక్టోబర్ 6 (జనంసాక్షి)**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్ లో సబ్బండ బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఎంత జనాభా ఉందో అంత రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆదేశం మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి నేతృత్వంలో రాష్ట్రంలో నిర్వహించిన చట్టబద్ధతగా కుల గణన చేసి కుల గణాన ప్రకారం 56% ఉన్న బీసీలకు 42% రాజ్యాంగపరంగా విద్యా ఉద్యోగ రాజకీయలలో రిజర్వేషన్లను కల్పించాలని చిత్తశుద్ధితో చేస్తున్న కృషిని యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ కుల సంఘాల మందరం అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ 42 శాతం రిజర్వేషన్లను ఈనెల 8వ తేదీన జరిగే హైకోర్టులో తుది తీర్పులో కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఫలితం దక్కాలని ఆకాంక్షిస్తూ బీసీల నోటి బుక్కను అడ్డుకోవద్దని అందరూ సహకరించాలని బిఆర్ఎస్ బిజెపి పార్టీలను వివిధ ఉన్నత వర్గాల ప్రజలను కోరుకుంటూ 42 శాతం రిజర్వేషన్లు జరిగే విధంగా అమలు అయ్యే విధంగా స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాటూరి బాలేశ్వర్, దసరాపు నరసింహ, శాలివాహన సంఘం కోడిమాముల కృష్ణ, చిన్నగారి బలరాం,విశ్వబ్రాహ్మణ నాయకులు దేవరకొండ నరసింహ చారి,పద్మశాలి సంఘం శ్యామల రవీందర్, వడిచర్ల కృష్ణ యాదవ్, యాదగిరి యాదవ్, ఒర్రె నరసింహ యాదవ్, రజక సంఘం నాయకులు సిరికొండ శివకుమార్, ముదికొండ వెంకటేష్, గౌడ సంఘం నుండి ఆర్జీపురం ఆంజనేయులు గౌడ్, నరేష్ గౌడ్,వడ్డెర సంఘం నుండి దేవరంగుల కవిత, వడ్డెరి యాదగిరి, వంజరి కుల సంఘం నుండి సాల్వేరు ఉపేందర్, కాలియా నాగరాజ్ మరియు హౌసింగ్ బోర్డ్ సీనియర్ సిటిజన్ నాయకులు పాలడుగు శేఖర్, భాస్కర్, జిట్టా యాదిరెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశయాల సౌధమే కాన్వాస్ ఆఫ్ లైఫ్

## ఫణేంద్ర - సంహితల సృజనాత్మకతకు అభినందనలు : ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్









**ఖమ్మం, (జనంసాక్షి):**
యువత ఆశయాల సౌదం, ఊహలకు ప్రతిరూపం, కళల ప్రపంచంలో చిత్ర కళారూపాల ప్రతిబింబాల పరవశపు కళాఖండాలే కాన్వాస్ ఆఫ్ లైఫ్ అని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ అన్నారు.. పట్టుమని రెండు పదుల వయసు నిండని యువత అద్భుత సృజనాత్మకతతో కూడిన చిత్ర కళాఖండాల దృశ్య రూపాలకు చెందిన కథను తమ మస్తిష్కంలో స్ఫృశింప చేసుకొని పుస్తక రూపంలోకి తీసుకురావడం, ఆ కథను మాటల్లో వర్ణించలేమని డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఉద్ఘాటించారు.. ప్రేమ భాష్యాన్ని, మాతృ ప్రేమను స్ఫృషింప చేస్తున్న ఈ పుస్తక రచయితలు యూత్ ఐకాన్లుగా వెలుగొందుతున్న ఫణీంద్ర-సంహితలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. నేటి సమకాలీన జీవితంలో అంతరించిపోతున్న కళలను అద్భుతంగా మలచి అభివర్ణించి, ప్రేమ కావ్యాలుగా నేటి ఆధునికతను జోడించి ప్రపంచానికి అద్భుత ప్రేమ కావ్యాన్ని అందించేందుకు పరితపిస్తున్న కాన్వాస్ ఆఫ్ లైఫ్ పుస్తక యువ రచయితలకు ఎంతో భవిష్యత్తు ఉందని, వారి ఊహలకు దృశ్య రూపంగా మలచి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా చిత్రకళలను సజీవ రూపాలుగా మలుస్తున్న నేటి యువతరానికి అద్భుత కళాఖండాలు దృశ్య రూపాల నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని డాక్టర్ కూరపాటి ప్రదీప్ పేర్కొన్నారు.. స్వచ్ఛమైన ప్రేమను చిత్ర రూపంలో కళల రూపంలో ఆద్యాంతం ఊహించని అకస్మాత్తుగా కలిసే పాత్రలను సృష్టింపజేసి పాఠకులను, ప్రేక్షకులను కట్టిపడేసే సన్నివేశాలను రచించిన యువ రచయితలకు తన సలాం... అంటూ వారి ప్రతిభకు ప్రపంచవ్యాప్త ప్రేక్షకులే జి హుజూర్ అనే సందర్భం..త్వరలోనే వస్తుందని ఆయన ఆకాంక్షించారు.. మది పరవశించే హిమ జలపాతాల పర్వత శిఖరాల నడుమ అందమైన ప్రేమ జంట పారవశ్యం, యువతలోని ప్రేమ భాష్యాన్ని, మాతృమూర్తి ముందుగానే గుర్తించి గీసిన చిత్ర కళారూపాలను పంచభూతాల సాక్షిగా అనే విధంగా, అనుకోకుండా పలుమార్లు కలిసే ప్రేమ జంటకు ప్రతిరూపాలే ఈ కళారూపాలని ఆయన అన్నారు.

ఓషియానిక్ పబ్లికేషన్స్ రచయితలయిన ఫణేంద్ర పసుమర్తి (ఓషియానిక్ పబ్లికేషన్స్ వ్యవస్థాపకుడు) సంహిత జయంతిల సృజనాత్మక ప్రయాణాన్ని పురస్కరించుకుని, కాన్వాస్ ఆఫ్ లైఫ్ పుస్తక ఆవిష్కరణ గర్వంగా ఉందని ఆయన అన్నారు.. కృష్ణ, బృందాల భావోద్వేగ కళాత్మక ప్రయాణాన్ని కాన్వాస్ ఆఫ్ లైఫ్ అందంగా సంగ్రహిస్తుందని, ప్రేమ, కళ, విధి జీవితపు స్పష్టమైన కాన్వాస్‌లో ఎలా ముడిపడి ఉన్నాయో చిత్రీకరిస్తుందని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె శ్రీ దివ్య రెడ్డి (ఎంబిబిఎస్ ఎండి సైకియాట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకియాట్రీ ఎంఎంసి), డాక్టర్ సాయి కిరణ్ (ఎంబిబిఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫోరెన్సిక్ మెడిసిన్ ఎంఎంసి) ఎం. రాహుల్ (డైరెక్టర్, లండన్ కిడ్స్ ఇంటర్నేషనల్ ఖమ్మం) తదితరులు హాజరయ్యారు.



# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫ్రీజర్ హుకరణ

**ఖమ్మం రూరల్,అక్టోబర్ 05 (జనంసాక్షి) :**
రూరల్ మండలంలోని ఎం.వెంకటాయ పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడు సంవత్సరాలుగా జీవ శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చంద్ర జగదీష్ పాఠశాలకు 25వేల రూపాయల విలువ గల వాటర్ ఫ్రీజర్‌ను సోమవారం బహూకరించారు. ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. చుట్టుపక్కల 8 గ్రామాల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు రావడంతో మధ్యాహ్న భోజన సమయంలో అదేవిధంగా సాయంత్రం కూడా త్రాగునీరుకి చాలా ఇబ్బందులు పడుతున్నా విషయాన్నీ గమనించిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు తక్షణమే 25 వేలు ఖర్చుపెట్టి 100 లీటర్ల కెపాసిటీ గల వాటర్ ఫ్రీజర్ ను పాఠశాలకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు నా వంతుగా సహాయం అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నవీన్ కుమార్, రవీంద్ర, పాండయ్య,సిహెచ్ వెంకటేశ్వర్లు, పీడీ విజయ్ కుమార్,జి వాణి, సిహెచ్ కృపాబాయి,బి సునీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సులానగర్ పీ హెచ్ సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు



**టేకులపల్లి, అక్టోబర్ 6(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని సులహనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో సోమవారం ముమ్మరంగా వైద్య శిబిరాలను నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలో వైద్య సిబ్బంది రామచంద్రుని పేట, సింగియా తండా,గంగారాం,తడకలపూడి, సంపత్ నగర్, చింతోని చిలక లలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంపులో మలేరియా, డెంగ్యూ, షుగర్,బిపి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో శానిటేషన్ పనులు చేపట్టారు. జ్వరంతో బాధపడుతున్న వాళ్లకు కావలసిన మందులు సరఫరా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి దేవా. మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ రుక్సానా ,ధరణి అమూల్య వీరభద్రమ్మ , లక్ష్మీ బాయ్ , ఆశ కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు.

# గాజా ప్రజల పై దాడులకు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

## పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్




**టేకులపల్లి, అక్టోబర్ 6 (జనంసాక్షి):**
గాజా పై ఇజ్రాయిల్,అమెరికా చేస్తున్నా జాతి హననానికి వ్యతిరేకంగా మంగళవారం (నేడు) 7 న ఇల్లందు పట్టణంలో జరిగే పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ యువతకు పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన ముఖ్యుల సమావేశం లో ఆయన పాల్గొన్ని మాట్లాడుతు పాలస్తీనా దేశం తమ ప్రజల స్వతంత్రంగా ఏర్పాటు చేసుకున్నా పాలకులను, ఇజ్రాయిల్, అమెరికా హమాస్ ను ఉగ్రవాద సంస్థగా అభివర్ణిస్తున్నాయి. పాలస్తీనా ప్రజల సార్వభౌమత్వాని కాలరాస్తు హమస్ ను అంతం చేసి, శాంతి స్వరాజ్యన్ని స్థాపించాడం కోసమే ఈ యుద్ధం అని ఇజ్రాయిల్ తిర్మానిస్తుంది. పాలస్తీనా అథారిటీ, మాస్ లాంటి ఉగ్రవాద సంస్థ ప్రమేయం లేని శాంతియుత పరిపాలాన ను అందిస్తామన్న ఇజ్రాయిల్ చర్యలను అన్ని దేశాలు తప్పు పడుతున్నాయి. భద్రత మండలిలో అమెరికా తీరును, నేతన్యాహు నిర్ణయాన్ని సభ్యదేశాలు వ్యతిరేకిస్తున్నాయి. అయినా ఇజ్రాయిల్, అమెరికా అండతో దాడులు కొనసాగిస్తుంది. ఇప్పటికైనా గాజా ప్రజలపై దాడులు ఆపి వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గాజా ను విడిచిపెట్టి వెళ్లాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు కొడేం రవి, తోటకూరి సతీష్, సమ్మయ్య, జార్జి, రామ, గవాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేముల శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు అక్టోబర్ 06(జనం సాక్షి)...
ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోగల కప్పల బంధం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వేముల. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సోమవారం పరామర్శించారు. వేములశ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించి, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు, ఈ సందర్భంగా శ్రీనివాసరావు తో ఉన్న అనుబంధాన్ని సాండ్ర వెంకట వీరయ్య గుర్తుచేసుకున్నారు ,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, కప్పల బంధం మాజీ సర్పంచ్ నందిగాం ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నాటి జయబాబు రెడ్డి, సదాశివరెడ్డి, చారి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

న్యాయ వ్యవస్థకు ప్రదాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జస్టీస్ గావాయ్ పై దాడి ప్రయత్నం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టురామచంద్రయ్య, బండారు రవి వర్ధన్, సిర్పంగా శివలింగం,దుబ్బా రామకృష్ణ మాదిగ, ఇటుకల దేవేం దర్ మాదిగ,సత్తయ్య, దిరవత్ రాజేష్ నాయక్,నగరం శంకర్ , పడిగల ప్రదీప్, సుక్క స్వామి, బండారు శివశంకర్, కోళ్ల జాంగిర్, అందే నరేష్, డాకురి ప్రకాష్, గ్యాస్ చిన్న, దర్గయి దేవేందర్, దేవరకొండ మహేష్, జాలిగంహరిశివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులు చేయడం సరికాదు : త్రిబుల్ ఆర్ బాధితులు

**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 6 (జనంసాక్షి):** త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామంటూ ప్రభుత్వం ఓవైపు చెపుతూనే మరోవైపు ఇండ్లలో పండుకున్న రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్భంధించడం సరికాదని బాధిత రైతులు, సీపీఐ(ఎం) నాయకులు విమర్శించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ధర్నా, వినతిపత్రం అందజేసే కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక పోలీసులు సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు ఇండ్లలో నిద్రిస్తున్న బాధిత రైతులను,సిపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు,సీపీఐ(ఎం) నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీ కలిస్తే న్యాయం చేస్తామని ఆందోళన చేయొద్దని చెప్పారని గుర్తు చేశారు. ఇండ్లలో నిద్రిస్తున్న తమని పోలీస్ అరెస్టు చేయడం సరికాదన్నారు. ఓవైపు న్యాయం చేస్తామని చెప్తూనే మరోవైపు పోలీస్ ల చేత నిర్బంధ అరెస్టులు చేయించడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్బంధ చర్యలు.. అక్రమ అరెస్టులు మానుకోవాలని నినాదాలు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు దోనూరు నర్సిరెడ్డి, జి శ్రీనివాస చారి, దోడ యాదిరెడ్డి, కడతాల బిక్షం, బద్దుల వెంకటయ్య, గాజుల అంజయ్య,సుదర్శన చారి, బాధిత రైతులు పల్లె పుష్పా రెడ్డి,పల్లె పుల్లారెడ్డి, గుండె మల్లేష్, వర్థం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ ఉద్యోగులకు భోజనం ప్యాకెట్లు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
దసరా పండుగ రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ లో పనిచేసే డ్యూటీ లో ఉన్న ఉద్యోగులకు ఖమ్మం రిజినల్ మేనేజర్ సరిరాం డ్యూటీలో ఉన్న కండక్టర్, డ్రైవర్లు, సూపర్వైజర్, సెక్యూరిటీ సిబ్బంది కి భోజనం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ బలోపేతానికి సిబ్బంది చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజినల్ మేనేజర్ మల్లయ్య, డిఎం శివప్రసాద్, సెక్యూరిటీ ఎస్ ఐ కోటాజీ పాల్గొన్నారు.




## వేదపండితుని కుటుంబానికి వితరణ

కారేపల్లి, ఆక్టోబర్06(జనంసాక్షి) :
కారేపల్లి మండలం మాణిక్యారంకు చెందిన ప్రముఖ వేద పండితులు పంతంగి మాధవశర్మ ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి మాణిక్యారంకు చెందిన తుళ్లూరి పురుషోత్తం, వీరభద్రం, భారతిరాణి లు 75 కేజీల బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను సోమవారం మాధవశర్మ కుమారుడు రాఘవశర్మ కు అందజేశారు. ఈసందర్భంగా దివంగత మాధవశర్మ ఈ ప్రాంతంలో చేసిన సేవలను గ్రామస్తులు కొనియాడారు. వేదాలు తెలిసిన వ్యక్తిగా ఎలాంటి గర్వం లేకుండా అందరిని ఆదరించే మాధవశర్మ వృద్దాప్య రుగ్మతలతో కొంత కాలంగా బాధపడుతూ మృతి చెందారు.

## ప్రమాదపుశాత్తు చెరువులో పడి బాలిక మృతి

### జేత్య తండాలో విషాదం



**టేకులపల్లి, అక్టోబర్ 6 (జనంసాక్షి):**
స్నేహితులతో తండ పక్కనే ఉన్న చెరువు సమీపంలో ఆటలాడుకుంటూ ప్రమాదపు శాత్తు చెరువులో పడి ఓ బాలిక మృతి చెందిన సంఘటన టేకులపల్లి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జేత్యా తండా గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త లాకావత్ జ్యోతి, మంగీలాల్ దంపతుల ఒక గాను ఒక్క కూతురు లాకావత్ వర్షిత (14) ప్రమాదవశాత్తు తెల్ల వాగు చెరువులో పడి మృతి చెందింది. వర్షిత తండాలోని తన స్నేహితులతో తండా ప్రక్కనే ఉన్న తెల్లవాగు చెరువు సమీపంలో ఆటలాడుకుంటూ చెరువులో ప్రమాదపు శాత్తు కాలుజారి పడిపోవడం తో నీటిలో మునిగిపోయింది. దీంతో మిగతా చిన్నారులు భయంతో పారిపోయారు. ఉదయం వెళ్ళిన కూతురు ఇంటికి తిరిగి రాకపోవడంతో మధ్యాహ్నం తోటి పిల్లలను అడగడంతో జరిగిన సంఘటన తెలిపారు. హుటా హుటేనా గ్రామానికి చెందిన అందరూ చెరువు వద్దకు వెళ్లి వెతుకులాడటంతో అప్పటికే బాలిక మృతి చెంది కనిపించింది. దీంతో టేకులపల్లి పోలీసులకు సమాచారం అందించారు. వర్షిత బూర్గంపాడు లోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. దసరా సెలవులకు ఇంటికి వచ్చింది. ఈరోజు వెళ్లాల్సి ఉండగా హాస్టల్కు ఎవరూ రాలేదని, తర్వాత రోజు పంపించాలనుకున్నారు. ఈలోపు ఈ దుర్ఘటన జరగడంతో తల్లిదండ్రులతోపాటు, తండావాసులు అంత శోకసముద్రంలో మునిగిపోయారు. టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న

# పశువులు పట్టివేత

- గోశాలకు తరలింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**బూర్గంపహాడ్ అక్టోబర్ 06 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో బుర్గంపహడ్ పోలీసులకు పశువులు పట్టుబడ్డాయి. జింకలగూడెం గ్రామంలో పలుమార్లు పశువుల అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన విషయం విధితమే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారు జామున సుమారు 3:30 గంటలకు లారీ లో 32 పశువులను (25 ఎద్దులు, 7 ఆవులు) అక్రమంగా హైదరాబాద్ కబేళాలకు తరలిస్తుండగా వాటిని పట్టుకొని ఎస్సై మేడ ప్రసాద్ ఆదేశానుసారం పాల్వంచ గోశాలకు తరలించినట్లు అదనపు ఎస్ ఐ నాగబిక్షం తెలిపారు. పశువులను తరలిస్తున్న లారీ డ్రైవర్ జాకీర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. జింకల గూడెం గ్రామానికి చెందిన ఎస్.కె ఇస్మాయిల్ పశువులను హైదరాబాద్ కు చెందిన లారీ యజమాని ఖైజర్ కు తరలిస్తుండగ పట్టుకున్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

### యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జలేందర్



**రామన్నపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని యూత్ కాంగ్రెస్ రామన్నపేట సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ మేకల జలేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి తోపాటు సర్పంచ్- వార్డు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దుమ్మురెపుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హాయంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ ను అందించామని, రైతులకు రుణమాఫీ చేసామని, మహిళలకు గ్యాస్ సిలిండర్ అందించామని. రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాటలు చెప్తూ కాలయాపన చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చేతలతో ప్రతిపక్షాల కు సమాధానం చెప్తుందని పేర్కొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి: ఎంపిడిఓ





**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
స్థానిక ఎన్నికల సమీపిస్తున్న వేళ మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ కావూరి మహాలక్ష్మి,తహశీల్దార్ జగదీశ్వరీ ఆధ్వర్యంలో మండలంలో వున్న అన్ని పార్టీ ప్రజాప్రతినిధులతో సంవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ మండలంలో రెండవ ఫేజ్ లో ఎంపిటిసి జడ్పీటిసి ఎన్నిక నిర్వహించడం జరుగుతుంది అని ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు. మండలంలో పది పంచాయితీలకు గాను 6 ఎంపిటిసి ఒక జడ్పీటిసి స్థానానికి ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు నామినేషన్లు మండల అభివృద్ధి కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుంది అని ఆశావహులు ఎవరైనా నామినేషన్ వేవచ్చు అని అన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు విత్ డ్రా 18వ తేదీ వరకు వుంటుంది అని పోలింగ్ 27వ తేదిన జరుగుతుంది అని అన్నారు. జడ్పీటిసి అభ్యర్థి 4లక్షలు వరకు ఖర్చు పెట్టుకోవచ్చు అని అదేవిధంగా ఎంపిటిసి అభ్యర్థి 2 లక్షలు 50 వెలు వరకు ఖర్చు పెట్టుకోవచ్చు అని ప్రతి ఖర్చు అన్ లైన్ ద్వారా చేసుకోవాలి అని 5 వెలు లోపు ఖర్చు నగదు రూపంలో చేసుకోవచ్చు అని ఎన్నికల ఖర్చు కోసం ప్రత్యేక ఖాతా ద్వారా చూపించాలని అన్నారు. నామినేషన్ వేసుకునే అభ్యర్థులు నెర ప్రవ్రుత్తి,విద్య అర్హతలు,ఆస్తులు విషయాలు కచ్చితంగా దరఖాస్తు ఫారంలో రాయాలి అని చూసించారు. అదేవిధంగా పంచాయితీ ఎన్నికలు ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు నామినేషన్లు పంచాయితీ సర్పంచ్,వార్డు మెంబర్ అభ్యర్థులు నామినేషన్లు వేయవచ్చు అని విత్ డ్రా 4వ తేదీ వరకు వుందని పోలింగ్ నవంబర్ 4వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుంది అని అన్నారు. ఎన్నిక కోడ్ అమల్లో వుందని గ్రామాల్లో ఎవరైనా ఎన్నిక ప్రక్రియ,నిబంధనలకు అతిక్రమిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక బృందాలు వున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిఓ షబ్నా, సిపిఐ(యం)మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామారావు తదితరులు పాల్గొన్నారు.